# సత్యాగ్రహ యుద్ధం



భారతీయ కాలమానం రాత్రి సుమారు పన్నెండున్నర గంటలు. ఆ అద్దెకొంపలో ఉన్న మూడు వాటాలలోనూ ఆ సమయంలో జరిగిన సమాచారం ఇది:

ఎంత ప్రయత్నించినా నిద్రపట్టని కుంజామామి (ఈమె తమిళ వనిత. తెలుగు తెలియదు. ఇక లాభంలేదని రెండు కళ్లలోనూ రెండు తేనె చుక్కలు వేసుకుని పడుకుంది. కళ్లు మండి నీళ్లు కారాయిగాని, నిద్రమాత్రం రానంది.

ఇంకో వాటాలో సింగారం (ఈమెకూడా తమిళ స్త్రీయే. ఈమెకూ తెలుగు రాదు.) కూడా ఇదే స్థితిలో ఉంది. ఎన్ని తమలపాకులు నమిలినా నిద్ర రావడంలేదు. ఈసారి తమలపాకులతోపాటు కొంచెం పొగాకు కూడా నమిలితే మత్తెక్కి నిద్ర పడుతుందేమోనని ఆశతో ఆపనీ చేసి చూసింది. కళ్లు తిరిగి, ఒళ్లు తిరిగి వాంతులు వెళ్లాయేగాని, నిద్రమాత్రం నాస్తి.

మరో వాటాలో ఆరోజంతా కూడా అన్నంగాని, నీరుగాని ముట్టని సీత. (ఈమె తెలుగు అమ్మాయి. అరవం బాగా తెలుసు.) నిద్రాదేవి ఆమెను కూడా లాలించడంలేదు, ఎన్ని విఫల ప్రయత్నించినా. వెంటనే పక్కమీద నుంచి లేచింది. స్విచ్ నొక్కింది. పాత తెలుగు పత్రికలన్నీ ముందువేసుకుని కూర్చుంది. నిద్ర రాలేదు సరిగదా, ఒక్క విషయమూ మనస్సు కెక్కడంలేదు.

వాళ్ల ముగ్గురికీ నిద్ర లేకపోవడానికి కారణం మనశ్శాంతి లేకపోవటమే! ముగ్గురికీ ఏక కాలమందే మనశ్శాంతి లేకపోవడానికి కారణ మేమంటారేమో? చెబుతాను. సావధాన చిత్తులరై వినండి.

ఆరోజు ఉదయం సీత తన అంట్లగిన్నెలన్నీ మాలిపక్కెం దగ్గరకు తీసుకు వెళ్లేసరికి అప్పటికే కుంజామామి, సింగారం ఒకళ్ళ గోడు ఒకళ్ళు వెళ్ళబోసుకుంటున్నారు అరవంలో,

ఎవరి సంగతి వాళ్ళు పట్టించుకొని అంతటితో సరిపెట్టుకొంటే బాగానే ఉంటుంది. లోకం సుఖిస్తుంది కాని కథ ఉండదు. లోకకళ్యాణంకోసం పాటుపడే వారి సంఖ్య అధికం. అదృష్టవశాత్తూ. దుఃఖం మాట ఎలాఉన్నా ఒకరు సుఖపడుతూంటే మాత్రం దాని స్వరూప స్వభావాలు తెలుసుకోవాలన్న జిజ్ఞాస ఎక్కువ. అనర్థాలకు కారణమని ఎవరు అనుకొంటారు?

---

కుంజుమామి తాలూకు సొద:

ఆమె భర్త ఆమెను చీటికీమాటికీ తిడతాడు. చేతిలో ఏది ఉంటే అది నేలకేసి కొడతాడు. చిందేలో మంచినీళ్ళు కింద పారబోస్తాడు. పప్పులూ, ఉప్పులూ నేలమీద చిమ్ముతాడు. చివరకు తన నెత్తిమీదే వాలుగు కొట్టుకుంటాడు. ఆ భర్తతో సంసారం ఎలా చెయ్యాలో ఆమెకు బోధ పడడంలేదు.

సింగారం తాలూకు సొద:

ఆమె మొగుడు రెండురోజుల కొకసారయినా ఆమెకు దేహశుద్ధి చేస్తాడు. ఆ క్రితంరోజే సాంబారులో ఇంగువ ఎక్కువయిందని కొట్టాడు. సాంబారంతా తూములో పారబోసి, రాచ్చిప్ప పగలగొట్టాడు. అన్నం గిన్నెలో నీళ్ళుపోశాడు. కసితీరక ఆమె ముఖంమీద రెండు సార్లు తుమ్మి, ఆఫీసుకు వెళ్ళాడు.

ఇంకోనాడు— పెంట్లకు గుండీలన్నీ పూర్తిగా పోయాయనా? ఇక అడుగకు వచ్చిరావు. పోనీ ఇంట్లో సామాన్లైనా అమురుతుందని మూడు పెంట్లు వేసి స్టీలుగిన్నె తీసుకుంటే, తన తెలివితేటలకు మెచ్చుకోకపోగా, అవిడనూ, అవిడ వంశాన్నీ ఏడు తరాలవరకూ అష్టమైన బండబూతులూ తిట్టి, స్టీలుగిన్నె చిల్లిపడేదాకా నేలకేసి, రుబ్బురోలుకేసి కొట్టి, ఆ చిల్లుపడ్డ గిన్నెను ఆమెకు టోపీలాగా నెత్తినపెట్టి, ఇంకా కోపం తగ్గక ఆటోపీమీద సాంబారు పంచేసి అప్పుడు నిష్క్రమించాడు.

దాదాపు రోజూ కుంజుమామి, సింగారం వాళ్ళవాళ్ళ సొదలన్నీ సీతతో ఏకరువెట్టుకుని, తమ భర్తలను తెగతిట్టుకుని, కన్నీరు కార్చి, తెరిపిడి, అంటుపాత్రలతోపాటు తమ మనసులను కూడా కడిగేసుకుని ఎవళ్ళ వాటాలోకి వాళ్ళు పోయేవాళ్ళు!

రోజూ ఈ కథలన్నీ వినడం అలవాటైన సీతకు ఇదేమీ కొత్త కాకపోవడం వల్ల తన పని తను చూసుకుంటున్నది, మధ్యమధ్య "అయ్యో, పాపం" అని సానుభూతి చూపిస్తూ.

సీతను చూస్తే కుంజుమామికీ, సింగారానికీ ఎప్పటినుంచో ఒళ్ళు మండుతున్నది. పోనీ, సీత వాళ్ళకేమన్నా ప్రత్యక్షంగాకాని, పరోక్షంగాకాని అపకారం కించిత్తు చేసిందా? రామరామ! కలలో కూడా లేదు. మరెందుకూ? సీత, సీత భర్త ఏనాడూ దెబ్బలాడుకున్న జాడగాని, కొట్టుకున్న జాడగాని లేదు సరిగదా, సీత ఒక్కనాడన్నా తన కష్టం వాళ్ళతో చెప్పుకోలేదు. ఒక్కనాడూ కన్నీరు పెట్టలేదు. ఎప్పుడూ వాళ్ళ చరిత్రలే వింటుందికాని, తన చరిత్ర చెప్పదేమిటి? సీత ఇంట్లో ఎప్పుడు చూసినా నవ్వులేగాని, ఏడుపులు లేవు. సీత ముఖంగాని, ఆమె భర్తముఖంగాని కందగడ్డ కావడం వాళ్ళు చూడనోచుకోలేకపోయారు. అందుకే ఆరోజు కుంజుమామి అనేసింది—"సీత అంతఅదృష్టవంతురాలు ఈ ప్రపంచంలో లేదు. అడుగులకు మడుగులొత్తే భర్త దొరికాడు. పువ్వుల్లోపెట్టి పూజిస్తాడు. లేకపోతే వాళ్ళకొక్కనాడూ పోట్లాట రాదేం?" అని.

"నిజం! లేకపోతే సీత భర్త సీతను ఒక్కనాడూ కొట్టగా నేను చూడలేదు" అని కుంజుమామి సిద్ధాంతాన్ని బలపరిచింది సింగారం.

సీత మనస్సు చివుక్కుమంది. 'ఎప్పుడూ భర్తతో తనే పోట్లాడుతుంది కాని, భర్త తన కెప్పుడూ అడుగులకు మడుగులొత్తడే! ఛీ! పాడు కళ్ళు, పాడు మనుషులు! లేకపోతే తనకూ, తన భర్తకూ పోట్లాట రావాలనీ; తన భర్త తనను కొట్టాలనీ కోరతారా? ఎంత అశుభం!'

ఎవరితోనూ పోట్లాడడం చేతగాని సీత గుడ్లవెంట నీరు కుక్కుకోవడం తప్ప మరేమీ చెయ్యలేక, తన పని పూర్తి చేసుకుని, బరువుగా, బాధగా తన వాటాలోకి వెళ్ళిపోయింది.

ఈ బాధే ఆమెకు నిద్రలేకుండా చేసింది.

సీత, సీతభర్త పోట్లాడుకోవడం, కొట్టుకోవడం ఇక చూడలేము— అనే నిరాశ, నిస్పృహ జనించి, బెంగపడిపోయి, వాళ్ళ సంసార బాధకన్నా ఈ బాధ ఎక్కువయి, నిద్ర పట్టడంలేదు కుంజుమామికి, సింగారానికి.

తూర్పు తెల్లవారుతుండగా హుషారుగా ఈల వేసుకుంటూ క్యాంపునుంచి తిరిగి వచ్చాడు సీతభర్త రామారావు — ఆపిల్‌పళ్ళ బుట్ట, హైదరాబాదు స్వీట్స్‌పాకెట్టు, మల్లెపూల పొట్లం చేత పుచ్చుకుని.

కుంజుమామి, సింగారం బయటకు పరుగెత్తుకువచ్చి అతణ్ణి చూశారు. వాళ్ళ గుండెలు పిండినట్లు బాధపడ్డారు. ఒకళ్ళ ఒకళ్ళకు దగ్గరగా చేరారు.

రామారావు ఇవి గమనించనే లేదు. "సీతా! సీతీ!" అంటూ తన మామూలు ధోరణిలో తలుపు తట్టాడు. సీత తలుపు తెరిచింది.

అదిరిపడ్డాడు రామారావు.

సీత ముఖంలో కాంతి మాయమయి చీకటి అలుముకుంది. కనుపాపలు ధవళవర్ణం కోల్పోయి, అరుణవర్ణం దాల్చాయి. నోట మాటలేదు. మూగపోయింది.

"ఏమిటి, సీతా, అలా ఉన్నావు? ఒంట్లో బాగా లేదా?"

మాట్లాడలేదు సీత.

"చెప్పు, సీతా! ఏం జరిగింది? నామీద కోపమా" అంటూ ఆమె గడ్డం పుచ్చుకున్నాడు.

సీత సమాధానం ఇవ్వలేదు. ఆమె దృష్టి అతని భుజాలమీదనుంచి బయటికి పోతున్నది.

వెనక్కు తిరిగి చూశాడు.

కుంజుమామి, సింగారం కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారు.

"ఉహూఁ!" అంటూ తల పంకించి తలుపు మూశాడు రామారావు.

* * *

ఆనాటి రాత్రి సుమారు ఎనిమిది గంటలకు సీతారామారావుల వంటింట్లో—

రామారావుముందు వెండికంచంలో భోజనం. అతని పక్కనే మరో పెద్ద పళ్ళెం. దానిలో ముందురోజు సీతకోసం వండుకున్న అన్నంలో సగభాగం, పదార్థాలు కూడా ఒక్కొక్కటి సగం సగం. రెండు ఇత్తడి గ్లాసులు, రెండు గిన్నెలు, ఒక కాళీ ఓండె.

సరిగ్గా ఇలాగే అమర్చిఉన్నాయి అతనికి ఎదురుగా కూర్చున్న సీత ముందూ, పక్కనా కూడా.

ఇద్దరూ మాట్లాడకుండా తమ తమ వెండి కంచాలలోని అన్నం తృప్తిగా ఆరగించారు.

ఒకళ్ళకొకళ్ళు సైగ చేసుకున్నారు, కళ్ళతో, మందహాసాలతో!

"నీ మొహం తగలెయ్య! కూరలో ఉప్పి పొయ్యెయ్యద్దని ఎన్నిసార్లు చెప్పాను? ఛీ!" అని గట్టిగా అరుస్తూ తన పక్కన ఉన్న పళ్ళెంలోని పాలకూర నేలకేసి గట్టిగా కొట్టాడు రామారావు.

పక్కవాటాలో భోజనం చేస్తున్న కుంజుమామి చేతుల్లోని ముద్ద కింద పడిపోయింది.

ఎదురు వాటాలోని సింగారం తన చేతిలోని బుడ్డెడు ఉప్పూ సాంబారులో పోసింది.

"నా చక్కర్లేని కూర నాకెందుకూ? నా నెత్తిన బోర్లించుకుంటావికేం చెయ్యాలా" అని ఇంకా గట్టిగా అరుస్తూ తన పక్కన ఉన్న పళ్ళెంలోని కూర గోడకేసి కొట్టింది సీత.

అంతసేపటికి కడుపునిండింది కుంజుమామికి, సింగారం కోసం.

అప్పటికే వాళ్ళ ఇళ్ళల్లోకి వెళ్ళిపోయింది సింగారం, కాని ఉత్సాహంతో,

---

పి. నాగాంజనేయులు

---

"ఈ పెసరపప్పు నాకు పడదు. ఇది పడదన్నా అంటే నీకేం మాయరోగం?" అంటూ తన తొడమీద గట్టిగా ఒక్కటి కొట్టుకున్నాడు రామారావు.

"అమ్మో! నాయనో!" అని గోలపెట్టింది సీత.

"ఇంతకెప్పుడన్నా ఇల్లాంటి పని చేస్తావా అంటు? చేస్తావా? చేస్తావా?" అంటూ మరో రెండు కొట్టుకున్నాడు రామారావు.

"మీకు చెయ్యి చేసుకోవడ మేం మాయ రోగం? ఎవరిని చూసి నేర్చుకున్నారూ, కొట్టడం?" అరిచింది సీత.

సింగారానికి ఎక్కడో దెబ్బ తగిలినట్లని పించింది.

"నేను మాత్రం అమాత్రం కొట్టలేనూ?" అంటూ ఢపీ ఢపీ మని నాలుగు బాదు కుంది సీత, తన తొడమీద.

కుంజమ్మామికీ, సింగారానికీ చెవులలో గంధర్వగానం వినిపించినట్లయింది. ముఖాలలో చంద్రుడుదయించాడు. కళ్లు ఎరుపురంగు నుంచి తెలుపుకు మారుతున్నాయి.

రామారావుకు ఇంకా ఇదే పద్ధతిలో పోట్లాడడం నచ్చలేదు. సీతకూ అంతే. ఇప్పటికే వాళ్ళ మనస్సులు చాలా బాధ పడు తున్నాయి, చెడ్డ మాటలన్నీ ప్రయోగించు కున్నందుకు.

రామారావుకు మంచి ఆలోచన వచ్చింది.

"అప్పారమయిన ముక్కం" అంటూ ఇత్తడి గ్లాసు నేలకేసి కొట్టాడు. ఫక్కున నవ్వు వచ్చింది సీతకు. కాని అంతలోనే సంబాళించు కుంది.

"మొక్కుడు మరమాని చెప్పు" అని ఇంకా గట్టిగా అరుస్తూ ఒక గిన్నె తీసి బిందెకేసి కొట్టింది.

"మోహనయిన తాళపక్కం." రామారావు బిందె దొర్లించాడు.

"బారని సుద్రము." సీత పక్కన ఉన్న పెద్ద పళ్లెం పైకేసేసింది.

"గక్కున పడుసంగ విలయు." మరో గ్లాసు నేలకేసి బాదాడు.

"గడరా?" బిందె దొర్లించింది సీత.

"సుమటి!" పళ్లెం విసిరాడు రామారావు.

ఆ తర్వాత నోటిమాటలు లేవు.

గిన్నె, బిందె; గ్లాసు, పప్పు; పప్పు, గిన్నె; కూర, పప్పు— జతలు జతలుగా శబ్దాలు వినవచ్చాయి, అయిదు నిమిషాలపాటు.

ఆ తర్వాత రామారావు వంటింట్లో నుంచి తన పడక గదిలోకి ప్రవేశించి ఫెడేల్మని తలుపు మూసుకున్నాడు.

సీత వంటింట్లో తప్పేలలూ, గ్లాసులూ, బిందెలూ చప్పుడు చేస్తున్నవి. మధ్య మధ్య వెక్కివెక్కి ఏడుస్తున్నట్లూ, చీదుతున్నట్లూ శబ్దం చేస్తున్నది.

కుంజమ్మామికీ, సింగారానికీ కళ్ళు పూర్తిగా తెల్లబడ్డాయి. మనస్సు దూది పింజెలా ఉంది.

వాళ్ళిద్దరికీ నిద్రరావడం మొదలుపెట్టింది.

కాని వాళ్ళిద్దరిదీ మరో చిన్న కోరిక— ఒక్కసారి సీత బయటికి వస్తే ఆమె ముఖం చూడాలని.

ఇద్దరూ ఆమెకోసం కాపు వేశారు.

పదినిమిషాల తర్వాత అంట్లకంచాలు పుచ్చు కుని సీత నూతిపళ్లెం దగ్గరకు వెళ్ళుతున్నది.

కుంజమ్మామి, సింగారం పోటీపడి పరు గెత్తారు, ఆమె దగ్గరకు.

"సీతా! ఏడవకమ్మా! పెళ్ళి ఆడజన్మ! అందరికీ ఇదే ఖర్మ. అందరం ఒకేమాదిరి పూజ చేశాములే!" అని ముక్తకంఠంతో ఓదార్చడం మొదలుపెట్టారు.

సీత ఏ సమాధానమూ చెప్పలేదు. కాని బాగా వెక్కివెక్కి ఏడ్చింది.

కుంజమ్మామి మొగుడూ, సింగారం మొగుడూ ఒక్కసారే వచ్చినట్టున్నారు. ఇద్దరి గొంతుకలూ వినవచ్చాయి. ఇద్దరూ పందెం వేసుకుని తమ వాటాలలోకి పరుగెత్తారు.

సీత తన ఇంట్లోకి వెళ్ళింది—కుంజమ్మామికీ, సింగారానికీ కళ్లు చల్లబడ్డాయిగదా అనే సంతోషంతో.

మరో అయిదు నిమిషాల్లో కుంజమ్మామిని తిట్లు పెడుతున్నాడు, ఆమె మొగుడు.

సింగారాన్ని బెత్తంతో కొడుతున్నాడు, ఆమె ప్రాణనాథుడు.

అయినా—

ఆరాత్రి పడి గంటలకు —

కుంజమ్మామి, సింగారం, సీత—ఒళ్ళు తెలియని నిద్రపోయారు. ★


ఎల్లరూ చదువవలసిన పుస్తకం
అల్లు, ఎంబ్రాయిడరీ డిజైన్ పుస్తకం

విస్తరింపబడిన 4వ ముద్రణ. ఎంబ్రాయిడరీ, డ్రాయింగ్, పెయింటింగ్, కుట్టుపని, ఫాషన్, క్రాస్, గొలుసు, ఉన్నికుట్లు, కత్తిరింపుపని వగైరా. 350 ఎన్నికైన ఉత్తమ డిజైన్లు. ఇలాంటి వాటిలో ఇది అరుదైన పుస్తకం. రు. 6/00· పోస్టేజి రు. 1/50, లేదా రు. 7/00 మాత్రమే ఎం. ఓ. గా పంపండి.

గమనిక:—ఆర్డర్లు ఇంగ్లీషులోనే పంపండి.

SAHITYA - SADAN (A.P.),
Madar-Gate, Aligarh-12.





